జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

సోమ వారం 14.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృధ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-24 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak




E-Paper పాఠకులు చేరుకోండి

80 మిలియన్ వ్యూవర్‌షిప్ కలిగిన డిజిటల్ న్యూస్‌పేపర్ సైట్

# దద్దరిల్లిన ఈదమ్మ మైదానం

## కొల్లాపూర్‌లో మన ఊరు మన పోరు బహిరంగ సభ .... భారీగా తరలివచ్చిన ప్రజలు

- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం
- వాల్మీకి బోయలకు ఎస్టీ లలో చేర్చుతాం. ఎస్సీ వర్గీకరణ చేయించి తీరుతం



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (అక్షర వెలుగు):** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో కాంగ్రెస్ మన ఊరు మన పోరు బహిరంగ సభ జరిగింది. కొల్లాపూర్ బహిరంగ సభలో రేవంత్ కేసీఆర్‌ను దుయ్యబట్టారు. నల్లమల్ల బిడ్డగా 119 నియోజకవర్గాలు తిరుగుతానని, 33 జిల్లాలు తిరుగుతూ ప్రజల కష్టాలను తెలుసుకోని పోరాడుతానని అన్నారు. శ్రీశైలం ముంపు ప్రాజెక్టు ముంపు బాధితులకు ఇంకా న్యాయం జరగలేదని, 8 ఏళ్ల అయ్యిందని అన్నారు. ఇక్కడ బాధితులకు న్యాయం జరగలేదు. నల్లికిట్లోడు పార్టీ ఫిరాయించి మోసం చేశాడాని అన్నారు. కుడికిల్ల దళితులకు భూములకు పరిహారం ఇప్పిస్తా అన్నావు అని దుయ్యబట్టారు. ఇక్కడ మాదాసి కురుమలను ఎస్సీలలో చేసురుస్తామని, వాల్మీకీ బోయలు ఎస్టీలలో చేరుస్తామని, వాల్మీకీ బోయలకు ఎమ్మెల్సీ ఇస్తామని, గట్టు బీముడుకు ఎమ్మెల్సీ ఇస్తానని ఇవ్వలేదని అన్నారు. పశాంత్ కిషోర్ తో కలిసి సీఎం కేసీఆర్ కొత్త నాటకాలకు తెరలేపారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో 'మన ఊరు- మన పోరు' సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి తెరాస ప్రభుత్వంపై మండిపడ్డారు. డిసెంబర్‌లో కేసీఆర్ ప్రభుత్వాన్ని రద్దు చేసి, వచ్చే మార్చిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని రేవంత్ జోస్యం చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు ఢిల్లీ లో మోడీ దగ్గర పంచాయతీ పెడ్త అన్నాడు.. మిమ్మల్ని మోసం చేసిన కేసీఆర్ కు మాదిగలు గూటం దెబ్బ కొట్టాలి. మేము మాదిగల వర్గీకరణ కోసం అసెంబ్లీ లో పోరాటం చేస్తే నన్ను, సండ్ర వెంకట వీరయ్య, సంపత్ కుమార్ లను అసెంబ్లీ నుంచి బహిష్కరణ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరగాలంటే పాలమూరు లో 14 సీట్లు కాంగ్రెసును గెలిపోయించాలి. సోనియమ్మను గెలిపిస్తే సోనియమ్మ మిమ్మల్ని గెలిపిస్తది..కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మాదాసు కురువలను ఎస్సి లలో చేర్చుతాం. కేసీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపింది. వంద సమస్యలకు ఒకటే పరిష్కారం. ఆ పరిష్కారమే సోనియమ్మ, కాంగ్రెస్ అధికారంలోకి రావడమే పరిష్కారం. 4గురు మహిళలకు మంత్రి పదవులు ఇస్తాం. పాలమూరు జిల్లాలోని 20 లక్షల ఎకరాలకు నీరు అందించే వరకు నిద్రపోము. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయల్ సాగర్, జూరాల, ఎస్ఎల్బీసి పనులన్నీ పూర్తి చేస్తాం. ఇక్కడ ఉన్న నాయకుడికి నీళ్ల నిరంజన్ అంతరంట.. నీళ్లు ఇవ్వలేదు, కరవుతో కటకటాలలాడుతుంది. పాలమూరు జిల్లాలో బూర్గుల రామేశ్వర రావ్, మల్లు అనంత రాములు, జైపాల్ రెడ్డి లాంటి మహానుభావులు పుట్టిన నెల ఇది. శ్రీనివాస్ గౌడ్ చంపడానికి సుపరి ఇచ్చాడు అంటున్నారు. నిన్ను రోడ్ మీద పోతుంటే కుక్క కూడా కరవదు. నిన్ను చంపడానికి 15 కోట్లు ఇస్తారా ! అని ప్రశ్నించారు. ఒకవేళ 15 కోట్లు ఇచ్చి నిన్ను చంపాలనుకుంటే నువ్ ఎంత దుర్మార్గం చేసావు. ఇసుక, మట్టి అన్ని అమ్ముకుంటున్నావు. ఒక్క అవకాశం ఇవ్వండి.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది. ఒక ఓటు ఇవ్వండి.సోనియమ్మను గెలిపించండి అంటూ రేవంత్ సభను ఉద్దేశించి మాట్లాడారు. 12 నెలల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెరాస మంత్రులు, నేతలపై తీవ్ర ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి రాగానే పామాయిల్ సస్యశ్యామలం చేస్తామని, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు.తెరాస పార్టీ రెండుసార్లు గెలిచి 8 ఏళ్లు గడుస్తున్నా.. ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు.. శ్రీశైలం ముంపు బాధితులకు ఇంతవరకు న్యాయం జరగలేదు.. పరిహారం, ఉద్యోగాలు ఇవ్వలేదు.కాంగ్రెస్ హయాంలో 30కి.మీ టన్నెల్ పూర్తయింది. డిసెంబర్లో కేసీఆర్ ప్రభుత్వం రద్దు..వచ్చే మార్చిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి..వచ్చే కాంగ్రెస్ 12 నెలల తర్వాత ప్రభుత్వం వస్తుంది అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# ఆగని మారణ హోమం

## సహాయక సామగ్రి కాన్వాయ్‌పైనా రష్యా దాడులు



**కీవ్, ఫిబ్రవరి 14 (అక్షర వెలుగు):** ఉక్రెయిన్‌పై పట్టుకు ప్రయత్నిస్తున్న రష్యన్ సేనలు..వివిధ నగరాలపై బాంబుల వర్షం కురిపిస్తూనే ఉన్నాయి. రాజధాని కీవ్ శివార్లలో భారీగా మోహరించిన బలగాలు మరింత ముందుకు దూసుకెళ్లేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగానూ పలు నగరాలపై దాడులు కొనసాగుతున్నాయి. మరోవైపు ఆయా నగరాల్ని వీలైనంత త్వరగా గుప్పిట పట్టేందుకు రష్యన్ సేనలు కొత్త మార్గాల్ని అన్వేషిస్తున్నాయి. సామాన్య పౌరులకు అందుతున్న సహాయక చర్యలను సైతం అడ్డుకుంటున్నాయి. సైనిక సామగ్రి సరఫరాపైనా అస్త్రాలను ఎక్కుపెడుతున్నాయి.

### అంత్యక్రియలకూ అవకాశం లేదు..

దాదాపు 4.30లక్షల మంది జనాభా ఉన్న మరియోపోల్‌కు అందుతున్న సాయాన్ని రష్యన్ సేనలు అడ్డుకున్నాయి. ఆహారం, మంచినీరు, ఔషధాల వంటి సామగ్రితో వెళుతున్న ట్రక్కులపైనా దాడులు జరిగాయి. అలాగే నగరాన్ని వీడి వెళుతున్న పౌరులనూ అడ్డుకుంటుండడం గమనార్హం. కీవ్‌కు 20 కి.మీ దూరంలో ఉన్న ఓ గ్రామం నుంచి ట్రక్కుల్లో వెళుతున్న కొంతమందిపై రష్యన్ సైనికులు కాల్పులు జరిపారు. ఈ దాడిలో చిన్నారులు, మహిళలు సహా 7 మంది పౌరులు మరణించినట్లు ఉక్రెయిన్ వర్గాలు తెలిపాయి. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డట్లు వెల్లడించాయి. మరియోపోల్‌లో ఇప్పటి వరకు 1,500 మంది మరణించినట్లు ఆ నగర మేయర్ కార్యాలయం ప్రకటించింది. చివరకు మరణించిన వారి అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా అవకాశం ఉండడం లేదని స్థానికులు వాపోయారు. విదేశీ సైనిక సామగ్రి సరఫరాపై దాడి చేస్తాం.. కాల్పుల విరమణ నిమిత్తం శనివారం జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మరోవైపు సైనిక సామగ్రి కోసం 200 మిలియన్ డాలర్ల సాయాన్ని ఉక్రెయిన్‌కు అందించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అయితే, తమ సేనలు విదేశీ సైనిక సరఫరాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేసే అవకాశం ఉందని రష్యన్ ఉన్నతాధికారి ఒకరు హెచ్చరించారు.

### లొంగిపోయే హక్కు మనకు లేదు.. జెలెన్‌స్కీ

మరోసారి వీడియో సందేశంలో మాట్లాడిన ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమెర్ జెలెన్‌స్కీ.. తమ దేశాన్ని ముక్కలుగా చేసేందుకు రష్యా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అందులో భాగంగా కొన్ని నగరాల్లో సూడో రిపబ్లికన్ల ముసుగులో వేర్పాటువాదులను ప్రోత్సహిస్తోందన్నారు. లుహాన్స్క్, దొనెట్స్క్ తరహాలో నిరసనలను శ్రీకారం చుడుతోందన్నారు. అలాగే మరియోపోల్ నగర మేయర్ అపహరణతో ఓ కొత్త రకం ఉగ్రవాదానికి తెరతీస్తోందని ఆరోపించారు. వీటన్నింటినీ ఉక్రెయిన్ సమర్థంగా ఎదురొడ్డి నిలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. తమ దేశంలో ప్రవేశించిన యుద్ధ యంత్రాన్ని ముక్కలు చేసేందుకు తమకు మరింత సమయం, బలం కావాలని వ్యాఖ్యానించారు. పౌరులు తమ ప్రతిఘటనను కొనసాగించాలని పిలుపునిచ్చారు. లొంగిపోయే హక్కు లేదన్నారు. ఎంత కష్టమైనా పోరాడాలంటూ ఉక్రెయిన్ ప్రజల్లో స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు. ఫిబ్రవరి 24 నుంచి ఇప్పటి వరకు 1,300 మంది ఉక్రెయిన్ సైనికులు మరణించినట్లు తెలిపారు.మరోవైపు మరియోపోల్ పోర్టు ముట్టడికి రష్యన్ సేనలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ఉక్రెయిన్ సైన్యం ప్రకటించింది. అందులో భాగంగా నగర తూర్పు ప్రాంతంపై ఇప్పటికే పట్టు సాధించాయని పేర్కొంది. ఆసుపత్రి సిబ్బంది ఉన్న ఓ తొమ్మిది అంతస్తుల భవనంపై రష్యన్ సేనలు కాల్పులు జరిపినట్లు తెలిపింది.

# 12 గంటలైనా అదుపులోకి రాని మంటలు

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 14 (అక్షర వెలుగు):** కోల్‌కత్తా నగరంలోని తాంగ్రా ఏరియాలో మెహర్ అలీ లేన్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం సాయంత్రం ఓ గోడౌన్‌లో చెలరేగిన మంటలు తీవ్రరూపం దాల్చాయి.మంటలు అదుపుచేయడానికి అగ్ని మాపక సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సుమారు 12 గంటలపాటు మంటలను ఆర్పడానికి యత్నించినా ఇంకా పూర్తిస్థాయిలో వాటిని అదుపులోకి తీసుకురాలేకపోయారు.దాంతో తీవ్రంగా శ్రమించాల్సి వస్తుందని డివిజినల్ ఫైర్ ఆఫీసర్ దేబ్‌తాను ఘోష్ స్పష్టం చేశారు. ' 12 గంటల తర్వాత కూడా మంటలను పూర్తిగా ఆర్పలేకపోయాం. దీంతో మంటలను అర్పడానికి ఇంకా శ్రమిస్తూనే ఉన్నాం. గోడౌన్‌లో ఎక్కువగా మండే లక్షణాలు కల్గిన వస్తువులు ఉండటంతో మంటలను అదుపు చేయడం కష్టంగా మారింది. లోపలికి వెళ్లే అవకాశం లేదు. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు ఫైర్ సిబ్బంది గాయపడ్డారు. ప్రస్తుతం 15 మంది ఫైర్ ఇంజనీర్స్ ఘటనా స్థలి వద్ద ఉన్నారు.



# ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (అక్షర వెలుగు):** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం పురస్కరించుకుని గత నాలుగు రోజులుగా ఎల్బీ స్టేడియంలో టిఆర్ఎస్వి ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు రాష్ట్ర రోడ్లు-భవనాలు,గృహ నిర్మాణ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫైనల్ చేరుకున్న ఇరు జట్లను మంత్రి అభినందించారు. ఫైనల్లో విజేతగా నిలిచిన "రేయంచి" టీమ్ కు టోర్నమెంట్ కప్, లక్ష రూపాయల నగదు బహుమతిగా అందజేశారు. రన్నరప్ గా నిలిచిన "రాయోలిన"టీమ్ కు 50 వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు. అనంతరం క్రీడాకారులు, టిఆర్ఎస్వి నాయకులతో కలిసి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ... "సోదరి కవితమ్మ జన్మదినం సందర్భంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకరం. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజం అదే క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా మన సంస్కృతి,సంప్రదాయాలు నేటి తరానికి కవితమ్మ తెలియజేస్తున్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నేతృత్వంలో ఉద్యమం నడుస్తున్న సమయంలో తండ్రికి తోడుగా రాష్ట్రాన్ని సాధించు కోవాలనే సంకల్పంతో అమెరికాలోని వారి లగ్జరి జీవితాన్ని వదులుకొని కేటీఆర్,కవితమ్మ ఇద్దరు ఉద్యమంలో పాల్గొన్నారు. రాష్ట్ర సాధనే లక్ష్యంగా మాతో మమేకమై ఉద్యమం చేసారు. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన బతుకమ్మ పండుగకు మళ్లీ పునరుజ్జీవం పోసి,ప్రపంచానికే చాటి చెప్పారు. తెలంగాణ ఆడపడుచు బతుకమ్మ మన కవితమ్మ. కవితమ్మ ఆదర్శవంతమైన మంచి నాయకురాలు,బెస్ట్ పార్లమెంటేరియన్ గా పేరు తెచ్చుకున్నారు. ఆమెకు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ..వారు నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యంతో ప్రజా జీవితంలో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." ఈ కార్యక్రమంలో సాట్స్ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి,టోర్నమెంట్ నిర్వహుకులు టిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత శ్రీకుమార్, అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పలువురు టిఆర్ఎస్వి నాయకులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com తెలుగు దిన పత్రిక



# జనం మెచ్చిన యువ నేత

## సేవకు ప్రతిరూపం .. ఆపదలో ఆపన్నహస్తం.. నారబోయిన రవి ముదిరాజ్

*ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడుగా..*
*నీతికి నిజాయితీకి మారు పేరుగా...*
*సంక్షేమ సాధ్యుడుగా, ప్రజా సేవకుడిగా...*
*యువ నాయకుడిగా ...,*
*మునుగోడు ముద్దుబిడ్డగా ప్రజల గుండెల్లో ఒదిగిన నాయకుడతను.*
*- నారబోయిన రవి ముదిరాజ్*

**నీతికి నిజాయితీకి మారుపేరుగా నిలుస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మునుగోడు నియోజకవర్గ రాజకీయాలలో చురుకైన పాత్ర పోషిస్తూ, తనకు తానే సాటిగా నిలిచారు నారబోయిన రవి. అందరిలో అందరి వాడిలా ఆపద్బాంధవుడిలా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడిగా ప్రజలలో చెరగని ముద్ర వేసుకుంటున్నాడు. అలుపెరగని బాటసారి వలే.. ప్రజా సంక్షేమాన్ని విస్మరించకుండా సంక్షేమం కోసం పోరాటం కొనసాగిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు. రాజకీయాల్లో నూతన ఒరవడిని సృష్టించేందుకు తీపి, చేదు అనుభవాలను రుచి చూసి ఏమాత్రం వెనుకంజ వేయకుండా ముందుకు వెలుతున్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగి ఉన్నత చదువులు చదివి ఉన్నత ఆశయాలతో, ఉన్నత లక్ష్యాలతో నీతి నిజాయితీతో అంచలంచలుగా ఎదుగుతూ ప్రజల విశ్వాసాన్ని కూడగట్టుకుంటున్నారు, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు నేనున్నానంటూ భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్న టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి ముదిరాజ్ పై అక్షర వెలుగు ప్రత్యేకత కథనం!**

మునుగోడు గడ్డపై చెరగని ముద్ర వెసుకున్న నారబోయిన రవి, బెంగుళూరులో పలు వ్యాపారాలు చేసి ఆర్థికంగా స్థిరపడ్డారు. అనతికాలంలోనే ప్రముఖ బిల్డర్‌గా ఎదిగారు. మాతృభూమికి సేవ చేయాలనే సంకల్పంతో మునుగోడు నియోజకవర్గ ప్రజలకోసం, వారి సంక్షేమంకోసం అహర్నిషలా పని చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచిపోతున్నారు.

**మునుగోడు, ఫిబ్రవరి 14 (అక్షర వెలుగు):** ప్రభుత్వ పథకాలను నాటి నుంచి నేటి వరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువయ్యేల నిరంతరం కృషి చేస్తున్నారు. ఆపదలో ఆపన్నహస్తం అందిస్తూ మును గోడు నియోజకవర్గ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు.

### చిరునవ్వుతో పలకరింపు

ప్రజలను కార్యకర్తలను చిరునవ్వుతో పలకరిస్తూ దగ్గర చేసుకుని సమస్యలను అడిగి తెలుసుకుని సావధానంగా విని పరిష్కరిస్తున్నారు. నమ్మిన కార్యకర్తలని ఓమ్ము చేయని నాయకుడు, నమ్మిన కార్యకర్తలను వెన్నంటే ఉండి అవసరాలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు, వెన్నంటే ఉండి నడిచిన ప్రతి కార్యకర్తకు భరోసా ఇస్తూ ధైర్యం నూరిపోస్తూ అనతి కాలంలోనే పరిపాలన దార్శనికుడిగా పేరు గడించాడు.

### ఆపదలో ఆపద్బాంధవుడు



ఆపదలో ఉన్నారంటే చాలు తెలుసుకొని ఎంతోమందికి ఆర్థిక సహాయం అందించి, ఆపదలో ఆపద్బాంధవుడిగా నిలిచారు. ఎంతోమంది నిరుపేదలకు, అలాగే వైద్య సహాయం కోసం వ్యక్తిగతంగా డబ్బులు అందించి, ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు, సమ్మర్ క్యాంపులు, కరోనా సమయంలో పలు సేవలు చేసి సేవకు మారు పేరుగా నిలిచారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి లక్ష్యంగా ముందుకు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా మరింత వేగంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ అయ్యే విధంగా అహర్నిశలు పాటుపడుతూ జనం మెచ్చిన నాయకుడు జననేత నారాబోయిన రవి ముదిరాజ్ ప్రజలకు




దగ్గర అవుతున్నారు, వేగంగా అడుగులు వేస్తూ అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నారు. మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలని ప్రజలు భావిస్తున్నారు.

### గులాబీ అధిపతులు మెచ్చిన నాయకుడు

టిఆర్ఎస్ పార్టీ గులాబీ అధినేతల దగ్గర మంచికి మారుపేరుగా నిలిచారు. రవి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు గులాబి అధినేతల దగ్గర మంచి వరవాడితో సౌమ్యుడిగా, అధినేతలకు విధేయుడుగా పేరు తెచ్చుకున్నారు. అంతే కాదు గ్రామాల్లో పర్యటిస్తూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటున్నారు.



నారబోయిన రవి ముదిరాజ్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, స్వరూపరాణి రవి ముదిరాజ్ జిల్లా సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్, జెడ్పీటీసీ మునుగోడు

## బుగ్గ రాములు మరణం పార్టీకి తీరని లోటు

### మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 13 (అక్షర వెలుగు):** యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో ఏర్పుల బుగ్గ రాములు అనారోగ్యంతో మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి నక్కర్త మేడిపల్లి కి విచ్చేసి పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు, బుగ్గ రాములు కాంగ్రెస్ పార్టీలో అరుదైన పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ యాదవ్ మరియు ఎం ఎన్ ఆర్ యువసేన్ అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి మరియు మేడిపల్లి గ్రామ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి , జాల మహేష్,మరియు ఎం ఎన్ ఆర్ యువసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా ముగిసిన బడి పండగ ఘనంగా ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు సన్మానం.

**ములుగు, జిల్లా మార్చి 13 (అక్షర వెలుగు):** గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామంలో ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న బడి పండుగ కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా ముగిసింది స్థానిక ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కోర్ కమిటీ నిర్వహణలో సుమారు మూడు వేలకు పైగా విద్యార్థులు హాజరై బడి పండుగను జయప్రదంగా ముగించారు 1953లో ప్రారంభమైన పసర పాఠశాల 1982లో పదవ తరగతి బ్యాచ్ హై స్కూల్ గా మారి ఇప్పటి వరకు సుమారు 50 వరకు పదోతరగతి బ్యాచ్ లను కలిగి వారందరి ఆదరణకు ఈరోజు నోచుకుంది పూర్వ విద్యార్థుల లో ఒకరైన కలకుంట్ల రామారావు పాఠశాల అభివృద్ధి కొరకు 16 లక్షల రూపాయలను విరాళంగా అందించారు రాజు అనే మరో పూర్వ విద్యార్థి పాఠశాల అభివృద్ధికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు హాజరైన ప్రతి విద్యార్థి తన వంతు సహాయంగా ఎంతోకొంత ఆర్థిక సహాయాన్ని తాను చదువుకున్న పాఠశాలకు బహుమతిగా అభివృద్ధి కొరకు ఇచ్చారు పూర్వ విద్యార్థుల అయిన కాట్రగడ్డ సతీష్. మరియు సుధీర్ బ్రదర్స్ వారి మాత పితృదేవతల స్మారకార్థం గా 5,000 మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు మరో పూర్వ విద్యార్థి ఉపాధ్యాయుడు అయిన పొన్నాల శ్రీనివాసరెడ్డి పాఠశాల స్టేజి ని అందంగా అలంకరించే బాధ్యతలు తీసుకొని సమర్థవంతంగా పూర్తి చేశారు విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ విద్య నేర్పిన ఉపాధ్యాయులను



మనస్ఫూర్తిగా పూల బొకేలు తో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. బడి పండుగ జరిగిన తీరు మండలంలో మరిన్ని పాఠశాలలకు పూర్తి కాగలదని ఆశాభవాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు దేశ విదేశాల్లో ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న వారు సైతం ఈ పండుగకు హాజరై విద్య నేర్పిన పాఠశాల రుణం తీర్చుకోవడం గర్వకారణంగా ఉందని తెలిపారు

## నేటి నుంచి నాగార్జునకొండకు లాంచీ లు

### నాగార్జునసాగర్ :

**నాగార్జునసాగర్, మార్చి 13 (అక్షర వెలుగు):** హిల్ కాలనీ లోని లాంచీ స్టేషన్ నుంచి నాగార్జునకొండ మ్యూజియానికి సోమవారం నుంచి పర్యాటకులను అను మతిస్తున్నట్లు మ్యూజి య అధికారులు తెలిపారు. ఏపీ పర్యాటక సంస్థకు చెందిన లాంచీ రోజూ నాగార్జునకొండ మ్యూజి యంలో పనిచేసే సిబ్బందిని కొండవద్దకు తీసుకెళ్లేది. సదరు లాంచీ ఇటీ వల మరమ్మతులకు గురవడంతో మ్యూజియాన్ని మూసివేశారు. ఆ లాంచీ మరమ్మతులకు మరింత సమయం పట్టనున్న నేపథ్యంలో తెలం గాణ పర్యాటక సంస్థ లాంచీ ద్వారా సిబ్బందిని విధులకు తీసుకెళ్లేలా ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. దీంతో సాగర్ హిల్ కాలనీ లాంచీ స్టేషన్ ద్వారా సోమవారం నుంచి నాగార్జునకొండ లాంచీ ప్రయాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## స్కిల్స్‌తోపాటు చదువు కూడా ముఖ్యమే !

### స్మిత అగర్వాల్



**నారాయణపేట, మార్చి 13(అక్షర వెలుగు):** జిల్లా కేంద్రం లో చేనేత కార్మికుల స్థితి గతులను నాబార్డ్ డిఆర్డీఓ సంయుక్తానంగా ఉచిత కాలంకరి బ్లాక్ పెయింటింగ్ శిక్షణ పొందిన వారికి ప్రశంశ పాత్రలను అందించడానికి వచ్చిన సందర్భంలో స్మిత అగర్వాల్ మాట్లాడుతూ నారాయణపేట అనేది కాటన్ చీరలకు సిల్క్ చీరలకు పెట్టింది పేరు కొత్త స్కిల్ నేర్చుకోడానికని చదువును దూరంగా పెట్టకూడదని చదువు మరియు స్కిల్ రెండు కలిసి నడవాలని స్కిల్ తో పాటు చదువు కూడా అంతే ముఖ్యమన్నారు. జిల్లా కలెక్టర్ మహిళలకు కొత్త కొత్త స్కిల్ డౌలప్మెంట్ చేస్తారని జిల్లా కలెక్టర్ ని అభినందించారు. ప్రభుత్వం ద్వారా వ్యాపారం చేసే వారికి సహకరించాలని వారికి లోన్ లు కేటాయించి మహిళలు ముందుకు వెళ్ళేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్ లో చాలా అవకాశాలు ఉన్నాయని నేర్చు కున్న వాటిని వదిలేయకుండా ఓ క్రివేటివ్ గా ఆలోచించి ప్రస్తుత కాలంనుగుణంగా డిజైన్ లను తయారు చేయాలని ఇప్పుడు నేర్చుకున్న స్కిల్ మునుముందు పనికి వస్తుందని, ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ మరియు స్వచ్ఛంద సంస్థలు నేర్పించదానికి ముందుకు వస్తున్నారని ఇలాంటి అవకాశాలను వదులుకోవద్దని మహిళల కు తెలిపోయారు. కాలంకరి, బ్లాక్ ప్రింటింగ్ నేర్చుకున్నవాళ్ళు నారాయణపేట నుంచి మంచి మహిళ వ్యాపారవేత్తలు కవలని పట్టణాలలో పెద్ద వస్త్రయల లలో నారాయణపేట చీరలు ఉంటాయని చదులు తరువాత ఉద్యోగం వేతకల్సిన అవసరం తేదు ఎందుకంటే జిల్లా కలెక్టర్ మీకు చాలా అవకాశాలను కల్పించడం జరిగింది మీరు తీసుకున్న శిక్షణ ల ద్వారా మీరే వ్యాపారాన్ని మొదలు పెట్టాలని ప్రియాంక వర్గీస్ అన్నారు. జిల్లా కలెక్టర్ డి హరిచందన మాట్లాడుతూ..నారాయణపేట అంటే పతాకం వ్యవహారాలు ఉంటాయని అనుకునేవారు కానీ నారాయణపేట లో ప్రాసాహిస్తే ప్రభుత్వం చే నేర్పించే స్కిల్ ను నేర్చుకోవడాని కి మహిళలు ముందుకు వాస్తున్నారని తెలియజేశారు. కాలంకరి శిక్షణ సందర్శన కంటే ముందు జిల్లా కేంద్రం లోని ధుల్ పెట్ లో చిత్రిక స్వచ్ఛంద సంవస్థ అద్వర్యం లో చేనేత కార్మికులకు ఇస్తున్న ట్రైనింగ్ ను పరిశీలించి వారి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికులకు వేతనాల ను ఒక్క చీర ను నేయడానికి పెట్టె సమయాన్ని వారిద్వారా అడిగి తెలుసుకున్నారు. చీరలను తయారు చేశేవిధానాన్ని ( చీర నెస్ ప్రక్రియ) ను తిరిగి పరిశీలించారు. డిర్డీఓ ద్వారా తయారు చేసిన వస్తువులను పరిశీలించరు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ యమ్ వెంకటేశ్వర్లు, డిర్డీఓ గోపాల్, అసిస్టెంట్ డిఆర్డీఓ రాము నాయక్, మహిళ సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోయిని సాంబయ్యకు భారతీయ సేవ రత్న పురస్కారం



**గణపురం, మార్చి 13 (అక్షరం వెలుగు):** మండల కేంద్రానికి చెందిన బోయిని సాంబయ్య భారతీయ సేవ రత్న పురస్కారం అందుకున్నారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకోకపోవడంతో పాటు వివిధ రంగాల్లో సేవలు అందించిన 600 మంది డెలిగేట్స్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో ఆదివారం నిర్వహించిన అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 5వ నేషనల్ కాన్ఫరెన్స్ లో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబ్రహ్మణ్యన్ భారతీయ సేవ రత్న పురస్కారాన్ని సాంబయ్య ముదిరాజ్ కు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సాంబయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. సాంబయ్య ముదిరాజ్ కు భారతీయ సేవ రత్న పురస్కారం రావడంపై గణపురం మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## చారిత్రక సంపదను రక్షించుకోవాలీ



కోటగుళ్ల అభివృద్ధిలో పాలుపంచుకుంటాం
శివరాత్రి విజయవంతం పట్ల హర్షం

**గణపురం, మార్చి 13 (అక్షర వెలుగు) :** మండల కేంద్రంలోని కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల ను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హనుమకొండ డీఎంహెచ్ఓ, లలిత నర్సింగ్ హోమ్ కన్వెన్షన్ ల నిర్వాహకులు డాక్టర్ లలితా దేవి రాజేశ్వర ప్రసాద్ దంపతులు అన్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వచ్ఛందంగా పనిచేసిన పరిరక్షణ కమిటీ సభ్యులను వారు ఆదివారం అభినందించారు. అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాలకు పైగా ఆలయ నిర్వహణలో శివరాత్రి సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో పాలు పంచుకుంటున్నామని రాబోయే రోజుల్లో కూడా తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామన్నారు. అదేవిధంగా ఎంతో కాలంగా ఆలయంలో నిస్వార్థంగా సేవలందిస్తున్న పరిరక్షణ కమిటీ సభ్యులకు 40 మందికి లలిత నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో హెల్త్ కార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంజీఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ , వరంగల్ కమిషనరేట్ ఐటి కోర్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ... ఎంతో కాలంగా కోట గుళ్ళ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న పరిరక్షణ కమిటీకి తాము ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు మరింత కృషి చేయాలన్నారు లలిత నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో హెల్త్ కార్డులు అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు. పరిరక్షణ కమిటీ సభ్యులు అందరూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ లలితాదేవి రాజేశ్వర ప్రసాద్, డాక్టర్ నవీన్ కుమార్ , సి ఐ నరేష్ కుమార్ గౌడ్ లను ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ ఘనంగా సన్మానించారు

## ఘనంగా కవిత జన్మదిన వేడుకలు ఆదివారం స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు జరిగాయి




**పెద్దపల్లి, మార్చి 13 (అక్షర వెలుగు):** కమాన్ పూర్ మండలంలోని స్థానిక ఆదివారం స్వామి ఆలయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు నిజాంబాద్ ఎమ్మెల్సీ ఇటువంటి కల్వకుంట్ల కవిత 44వ జన్మదిన సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి కండెం సురేష్, ఆధ్వర్యంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వారి సంక్షేమం లో ఈరోజు 44 మంది తో 44 ప్రోగ్రాం చేసి కవిత జన్మదినాన్ని ఇక్కడ స్థానిక ప్రసిద్ధి చెందిన కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆదివారం స్వామి దేవాలయంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన సందర్భంగా ఆదివరహ ఆలయంలో అర్చన చేయించారు అలాగే 44 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది, ఈ కార్యక్రమం రక్తదానం శిబిరం కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఇలాంటి పుట్టినరోజులు ఇంకెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో దీర్ఘసుమంగళీభవ ఉండాలని కోరుకుంటూ మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెరాస యువ నాయకులు కాల్వ శ్రీతేజ రెడ్డి,పెంద్రు ప్రదీప్ రెడ్డి,దాడి రజినీకాంత్,ఆరెల్లి మహేష్ గౌడ్,శిరశెట్టి సాయి గౌడ్, గాండ్ల అనిల్,అరెల్లి మహేందర్,నాగులమాల్యాల అరుణ్, మేకల శ్రావణ్,తెలంగాణ జాగృతి నాయకులు,తదితరులుపాల్గొన్నారు.

## కందికొండ మరణం తెలంగాణ కవులకు సినీ పరిశ్రమకు తీరని లోటు



**మందమర్రి, మార్చి 13 (అక్షర వెలుగు):** ప్రముఖ సినీగేయ రచయిత కందికొండ యాదగిరి మరణం తెలంగాణ కవులకు, సినీ పరిశ్రమకు తీరని లోటని జిల్లా నృత్య కళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్, సీనియర్ కళాకారులు సాధనవేని ప్రభాకర్ లు పేర్కొన్నారు. ఆదివారం మందమర్రి పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో కందికొండ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, యాస, భాషను ప్రపంచానికి దగ్గర చేసిన వ్యక్తి కందికొండ యాదగిరి అని కొనియాడారు. కందికొండ రచించిన తెలంగాణ బతుకమ్మ పాట అయిన "చిన్ని మా బతుకమ్మ, చిన్నారక్క బతుకమ్మ" పాట తెలంగాణ ఆడపడుచుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.అదేవిధంగా సినిమారంగంలో అనేక పాటలు అందించిన ఆయన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, శనివారం మరణించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. కందికొండ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారులు కొండపర్తి సది, బావండ్లపల్లి నాగరాజు, బంటి, తిరుపతి, అరుణ్ సాయి, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్‌ను ఏర్పాటు చేయాలి



**దోమ, మార్చి 13(అక్షర వెలుగు):** మా గ్రామంలో రేషన్ బియ్యం ఇవ్వండి అని గొడుగొనిపల్లి గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. కొత్తగా గొడుగోనిపల్లికి గత 8 సంవత్సరాలు క్రితం గ్రామ పంచాయతీ ఏర్పడినా కూడా ఇప్పటికీ 2 కిలో మీటర్ల దూరంలో ఉన్న దోర్నాలపల్లీలో ఇవ్వడం ఏంటి అని చెక్కలి రవికుమార్ ప్రశ్నించారు. పలుమార్లు అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోవటం లేదు అని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేశారు. వృద్ధులకు వికలాంగులకు 2 కిలో మీటర్లదూరం పోవడం, తీసుకోవడం చాలా ఇబ్బందికరంగా మారుతుంది. ఇప్పటికైనా అధికారులు దీనిపై ఆలోచించి గోడుగొని పల్లిలో రేషన్ డీలర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### అమరాజ్ రవికుమార్ ఆధ్వర్యంలో

## 56వ డివిజన్ నుంచి బీజేపీలో చేరికలు



**కరీంనగర్, మార్చి 13 (అక్షర వెలుగు):** నగర బిజెపి పశ్చిమ జగన్ కు సంబంధించిన 56వ డివిజన్ నుండి అమరాజ్ రవికుమార్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు బిజెపి పార్టీలో చేరారు వీరందరిని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జోన్ నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, నాయకులు ఎన్నం ప్రకాష్, ఎడమ సత్యనారాయణ రెడ్డి,నరోత్తం రెడ్డి, కచ్చురవి, బండ రమణారెడ్డి పాల్గొన్నారు

## సీనియర్ రిపోర్టర్ కు ఆర్థిక సహాయం



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా, మర్చి 13(అక్షర వెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలానికి చెందిన సీనియర్ రిపోర్టర్ నరసింహ మూర్తికి తన తల్లి సంవత్సరికము సందర్భంగా 25 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయం కింద సామాజిక కార్యకర్త కర్నె రవి అందించారు. ఆర్థిక ఇబ్బందులతో 30 సంవత్సరం నుంచి పత్రిక విలేఖరి పని చేస్తు సోంత ఇల్లు కూడా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇబ్బందులు తో సతమతమవుతున్న వారికి తన సహాయం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో శంకర్ , వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, కమటం.బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి.




**భద్రాద్రికొత్తగూడెం,జిల్లా,మర్చి13(అక్షరవెలుగు):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక ప్రెస్ క్లబ్ ఆఫ్ మన బూర్గంపాడు కార్యాలయంలో సమావేశం ఆదివారం జరిగింది .ఈ సందర్భంగా అధ్యక్ష ,కార్యదర్శులు డొంకన. చంద్రశేఖర్ మహమ్మద్ అబ్దుల్ ఘని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ జర్నలిస్టులందరికీ కూడా ఇళ్ల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు . ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ములుగు ఎమ్మెల్యే సీతక్క జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఇటీవల భద్రాచలం లో జరిగిన జర్నలిస్టుల సభ లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన మాట్లాడుతూ హామి ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఎన్నో ఏళ్లుగాబూర్గంపాడు మండలం లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేయాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేశారు .ఎంతోమంది పేద జర్నలిస్ట్ కుటుంబాలు ఉన్నాయని వారందరికీ కూడా నిలువ నీడ లేని అటువంటి వారు ఎంతో మంది ఉన్నారని వారికి ప్రభుత్వం చొరవ చూపిస్తూ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలంటూ కోరారు. బూర్గంపాడు మండల పరిధిలోని రెవెన్యూ అధికారులు స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు జర్నలిస్టుల ఇల్లు స్థలాలు మంజూరుపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇక అంతిమ యుద్ధం

### నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాపకులు శ్రీనివాస్ గోమాసే



మంచిర్యాల, మార్చి 13 (అక్షర వెలుగు): రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల ప్రథమ శత్రువు అని, ఆయన పై అంతిమ యుద్ధం చేయడం ఖాయమని నేతకాని మహార్ కుల హక్కుల పరిరక్షణ సంఘం వ్యవస్థాపకులు శ్రీనివాస్ గోమాసే పేర్కొన్నారు. ఏప్రిల్ 4 న హైదరాబాద్ లో జరిగే రాజ్యాంగ రక్షణ యుద్ధ భేరి సన్నాహక సమావేశం జిల్లాలోని చెన్నూరు పట్టణంలో కల హబిబ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా, సమావేశానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ గోమాసే, ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, తెలంగాణ జన సమితి నాయకులు ప్రొఫెసర్ కోదండరాం, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నీలకంతేశ్వర్ గౌడ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గోమాసే మాట్లాడుతూ, 90 శాతం ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ హక్కులకు భంగం కలిగించి, రాజ్యాంగాన్ని, మహిళలను గౌరవించని కేసీఆర్ కు గుణపాఠం తప్పదన్నారు. రాష్ట్రాన్ని 7శాతం ఉన్న అగ్రవర్ణాలు శాసిస్తున్నాయని, అర శాతం ఉన్న వెలమలకు నాలుగు మంత్రి పదవులా అని ప్రశ్నించారు. ఏప్రిల్ 4న జరిగే యుద్ధ భేరీ తో కేసీఆర్ రాజకీయానికి పాతరేస్తామని తెలియజేశారు. రాజ్యాధికారం హక్కుల విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల హక్కులను కొల్లగొట్టి, అగ్రవర్ణాలకు దోచి పెడుతున్నారని ఆరోపించారు. కొత్త రాజ్యాంగంను రాయాలని కుట్ర పన్నుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆటలు సాగబోనియ్యమని ఎస్సి, ఎస్టి, బీసీ, మైనార్టీ ల దమ్ము చూపిస్తామన్నారు. రాజ్యాంగ పై మళ్లీ జోలికి వస్తే టిఆర్ఎస్ పార్టీని సమాధి చేస్తామని తెలిపారు. కేసీఆర్ వెంటనే భారత సమాజానికి, అంబేద్కర్ కు క్షమాపణ చెప్పే వరకు ఉద్యమం కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడిగా లోచన్ కుమార్



**మంచిర్యాల, మార్చి 13 (అక్షర వెలుగు):** ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షునిగా మోధంపురి లోచన్ కుమార్ ను నియమిస్తున్నట్లు సొసైటీ జిల్లా అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు సుద్దాల ప్రభుదేవ్ లు తెలిపారు. ఈ మేరకు లోచన్ కుమార్ కు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ, లోచన్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో సొసైటీకి సేవలు అందిస్తున్నారని తెలిపారు. లోచన్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు షేక్ అజీమొద్దీన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఫాయిజల్, అరకల శ్రావణ్, సంపత్, అల్కరశ్, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు బ్లాకుల పరిరక్షణకై, కార్మిక హక్కులకై దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి




**మంచిర్యాల, మార్చి 13 (అక్షర వెలుగు):** కేంద్ర ప్రభుత్వం తీసు కొస్తున్న విధానాలతో రాబోయే రోజుల్లో బొగ్గు క్షేత్రాలు కొత్తవి రాక ప్రభుత్వ బొగ్గు సంస్థలైనా కోలిండియా, సింగరేణి సంస్థలు నిర్వీర్యం అయ్యే అవకాశం ఉన్నదని, బొగ్గు క్షేత్రాలను పరిరక్షించుకోవడానికి,కార్మిక హక్కుల కై బొగ్గుగని కార్మికులంతా మార్చి 28,29 న జరిగే దేశవ్యాప్త సమ్మె లో పాల్గొని, విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు అబ్బోజి రమణ కోరారు. ఆదివారం రామకృష్ణాపూర్ లోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికులకు, అధికారుల మాదిరి గ్రాట్యుటీ 20 లక్షలకు పెంపును రిటైర్డ్ కార్మికులకు అమలు చేయకుండా యాజమాన్యాల, ప్రభుత్వాల ఆలస్యం చేస్తున్నాయని ఆరోపించారు. సింగరేణిలో ఇంతవరకు వయసు పెంపు కార్మికులకు సంబంధించిన సీఎంపిఎఫ్ విధివిధానాలను తెలియజేయలేదన్నారు. కార్మికులు కష్టంతో దాచుకున్న పిఎఫ్ పై వడ్డీ రేటు తక్కువ చేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని నష్టపరుస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా,కార్మికులు చట్టబద్ధంగా పోరాడి, సాధించుకున్న హక్కుల్ని, నేడు చట్టబద్ధత లేని లేబర్ కోడ్ ల రూపంలో మార్చి, కార్మికులను నడ్డి విరిచేలా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, కార్మిక వర్గం అంతా ఒక్కటిగా సమ్మెలో పాల్గొని, చట్టాలు చేసే పాలకులకు కనువిప్పు కలిగించాలని పిలుపునిచ్చారు. పోరాటాలతోనే హక్కుల్ని సాధించుకోవచ్చని నిరూపించిన రైతుల స్ఫూర్తితో బొగ్గుగని కార్మికులు సైతం సింగరేణిలో సమ్మెలో పాల్గొనాలని, ఈ సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘమైన టీబీజీకేఎస్ కూడా కలిసి వచ్చి, సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్, బ్రాంచ్ నాయకులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్, రామగిరి రామస్వామి, వి ఐలయ్య, సంజీవ్, ఆరిఫ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు




**మందమర్రి, మార్చి 13 (అక్షర వెలుగు):** మందమర్రి పట్టణంలోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ ఆధ్వర్యంలో ఆదివారం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని యూనియన్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టుకుంటూ, వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ, ఎమ్మెల్సీ కవిత ఇదేవిధంగా మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటు, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సీనియర్ నాయకులు జె రవీందర్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు బడికాల సంపత్, ఏరియా నాయకులు మిట్ట సూర్యనారాయణ, ఓ రాజశేఖర్, వోడ్నాల రాజన్న, ఇప్ప సమ్మయ్య, లక్ష్మణ్, అన్ని గనుల ఫిట్ కార్యదర్శులు దుగుట శ్రీనివాస్, జీడిబాపు, బిల్లా మాధవ రెడ్డి, రావు కొండాల్ రావు, యుగెందర్,అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులు బైరీ శంకర్, తాళ్లపెల్లి శ్రావణ్ గౌడ్, యువ నాయకులు, బోడ్డు మల్లేష్, కోత్తపల్లి ఉదయ్, పెరుగు శరత్, సారంగపణి, పెండం క్రిష్ణసాయి, శ్రీకాంత్, అరుణ్, మురళీ, సాగర్, కార్తీక్, దెబ్బటి సంతోష్, వంశీ, యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఆధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి



**మందమర్రి, మార్చి 13 (అక్షర వెలుగు):** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని వైఎస్సార్ టిపి జిల్లా యువజన నాయకులు షేక్ అజీమొద్దీన్ డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముందుగా ఉద్యోగ నోటిఫికేషన్ల ప్రకటనపై సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఉద్యోగ నోటిఫికేషన్ రాక, ప్రభుత్వ తప్పిదం వల్ల ఏడున్నర సంవత్సరాల కాలంలో ఎంతో మంది నిరుద్యోగులు చనిపోయారని, చనిపోయిన నిరుద్యోగ కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో ఎందరో యువకులు ప్రాణత్యాగం చేశారని, వారి కుటుంబం నుంచి ఒకరికి రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపి నాయకులు సుద్దాల ప్రభుదేవ్, కవి రాజ్, చరణ్, శివ, శ్రీకాంత్, తింటూ, పిల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయంగా అందజేసిన

### రాష్ట్ర నాయకులు నారా బోయిన రవి ముదిరాజ్



**మునుగోడు, ఫిబ్రవరి 13( అక్షర వెలుగు):** మునుగోడు నియోజకవర్గంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారా బోయిన రవి ముదిరాజ్ ప్రభుత్వ పథ కాలతో పాటు తమ సొంత సహా యాన్ని చేస్తున్నారు మునుగోడు మండలం లో కొరటికల్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు అద్దంకి పాపయ్య, తల్లి అద్దంకి సాలమ్మ (68) ఇటీవలే మరణించగా వారి దశదినకర్మకు హాజరై, కుటుంబసభ్యులను పరా మర్శించి వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ తదుపరి వారి కుటుంబ సభ్యులకు రూ. 10,000/- నగదును ఆర్థిక సాయంగా అందజేశారులి, ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామశాఖ అధ్యక్షుడు ఐతగోని శేఖర్, ఉప సర్పంచ్ ఎల్లంకి యాదగిరి టీఆర్ఎస్ పార్టీ ఓయూ విద్యార్థి నాయకులు సిరగమల్లా కిషోర్, టీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి జెట్టి గణేష్ ముదిరాజ్, టీఆర్ఎస్ పార్టీ మండల కార్మిక విభాగం అధ్యక్షులు కట్కూరి శంకర్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు బండారు మల్లేష్ గారు, గోదాల సాగర్ రెడ్డి గారు, వనం శంకర్ , నారగోని సైదులు, వార్డు సభ్యులు బొడ్డుపల్లి వెంకన్న పార్వతమ్మ, అయితగొనీ శంకర్, ఆరెకంటి ఎల్లమ్మ నర్సింహా, నీల వెంకన్న, అద్దంకి జగన్, అన్నం వెంకన్న, సిరగమల్ల రవి, అంజయ్య, దిలీప్, తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-3 ప్రారంభం

### వీడియో ప్రోమో లాంచ్ చేసిన దండెం రాంరెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి 13 (అక్షర వెలుగు):** ఈ నెల మార్చి 20వ తారీఖు నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం క్రికెట్ ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ ప్రారంభం కానున్నందున ఆదివారం రోజు టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి నివాసం వద్దకు వచ్చి వారి చేతుల మీదుగా మూడవ సీజన్ ప్రోమోను విడుదల చేయించిన టోర్నమెంట్ నిర్వాహకులు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నంనియోజకవర్గం లోని క్రికెట్ క్రీడాకారులు అంతా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రీమియర్ లీగ్ మూడవ సీజన్ లో తమ పేరు నమోదు చేసుకొని తమ ప్రతిభను చాటుకోవాలని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని క్రికెట్ క్రీడాకారులందరికీ తమ ప్రతిభను చాటు కొనుటకు ఒక మంచి వేదిక అన్నారు, గత సంవత్సరం సీజన్ -2 కి గాను మొదటి బహుమతి ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు, యువత చదువుతో పాటుగా క్రీడల్లో ను రాణించాలని, మంచి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. ఈకార్యక్రమంలో స్టేట్ కిసాన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గుండ్ల వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ దేసారం జగన్ మోహన్ గౌడ్, నర్సింగ్, మధు,సుమన్, సామ రవి, రవి, మదు గౌడ్, శరత్ కుమార్, నిఖిల్ పాల్గొన్నారు.

## ఆదిభట్ల లో బిజేపి పార్టీ బూత్ కమిటీ సమావేశం



### ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఇంచార్జి కొత్త అశోక్ గౌడ్

**ఇబ్రహీంపట్నం, మార్చి 13 (అక్షర వెలుగు):** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో ని కొంగరకలాన్ లో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఇంచార్జి కొత్త అశోక్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , నాలుగు రాష్ట్రాల్లో గెలిచిన బిజెపి ప్రభుత్వం హెూరెత్తి పోయిందని మన తెలంగాణ రాష్ట్రంలో తరువాత ఎలక్షన్లలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందని , కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో బిజెపిలోకి చేరికలు జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఇంచార్జ్ కొత్త అశోక్ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, బిజెపి ఆదిభట్ల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు, బిజెపి నాయకులు శివకుమార్ ,నరేష్ రెడ్డి నారాయణ యాదవ్, అశోక్ ,లక్ష్మీపతి ,ఈశ్వర్ ,ప్రభాకర్ గౌడ్ వినయ్ , రావులమహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా కవయిత్రి మొల్లమాంబ జయంతి 582వ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, మార్చి 13 (అక్షర వెలుగు):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ ప్రాంగణంలో మొల్లమాంబ 582 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షులు ఆడాల గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆడాల గణేష్ మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 7 సంవత్సరాలు గడుస్తున్నా కుమ్మరుల కు ఆదరణ కరువైందని ప్రభుత్వం వెంటనే స్పందించి కుమ్మరుల కు , దళిత బందు లాగా కుమ్మరి బంధు ప్రవేశ పెట్టాలని, కుమ్మర కుల వృత్తి యంత్రాలను వెంటనే పంపిణీ చేయాలని, విద్యుత్ యంత్రాంగానికి ఉచిత విద్యుత్ ఇచ్చేలా చూడాలని, ఇబ్రహీంపట్నంలో మొల్లమాంబ విగ్రహానికి స్థలం కేటాయించాలని కోరారు. మొల్లమాంబ రామాయణాన్ని సంస్కృతం నుండి ఇ తెలుగులోకి అనువదించిన మొట్టమొదటి కవయిత్రి అని ఆమె చరిత్రలో నిలిచిపోతుందని మొల్లమాంబ చేసినటువంటి సేవలు మర్చి పోనిరానివని కొనియాడారు . ఈ కార్యక్రమంలో బసవపురం మల్లేష్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు దోర్నాల మల్లేష్, ప్రధాన కార్యదర్శి కాసుల పాండు, సుని గంటి ఎల్లేశ్వర్, మంచాల మండల అధ్యక్షుడు కృష్ణ, యాచారం మండల అధ్యక్షులు కొండాపురం శ్రీశైలం, లీగల్ అడ్వైజర్ సాయి కుమార్, అబ్దుల్లాపూర్ మెట్ కార్యదర్శి కృష్ణ, సంఘం కృష్ణ, శుక్రియ, సలహాదారుడు జయ ప్రకాష్, శంకర్, ఆడాల జంగయ్య, యాదగిరి, బాబు,మల్లేష్ పెద్దలు బలరాం నాలుగు మండలాల అధ్యక్ష కార్యదర్శులు కుమ్మర సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు

శుభం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com తెలుగు దిన పత్రిక

# చలన చిత్రం

## బీస్ట్ సినిమా బిజీలో విజయ్ నేడే విడుదల

తలపతి విజయ్ ప్రస్తుతం 'బీస్ట్' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉన్నాడు. 'డాక్టర్' ఫేం నెల్సన్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఏప్రిల్ 14న విడుదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే చిత్రం నుంచి విడుదలైన 'అరబిక్ కుతు' పాట యూట్యూబ్‌లో 15కోట్ల రికార్డు వ్యూస్‌ను సాధించింది. ఈ చిత్రం అనంతరం విజయ్, వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తన 66వ సినిమాను చేయనున్నాడు. తెలుగు, తమిళం భాషల్లో ఈ చిత్రం ఏకకాలంలో రూపొందనుంది. ఈ చిత్రంలో విజయ్‌కు జోడిగా పలువురు హీరోయిన్లు అనుకున్న చివరికి రష్మిక అయితే బావుంటుందని మేకర్స్ రష్మికను ఫైనల్ చేశారు. ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా థమన్‌ను కన్ఫార్మ్ చేశారు. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులను శరవేగంగా జరుపుకుంటుంది. విజయ్ తన 20 ఏళ్ల కెరీర్‌లో ఇప్పటి వరకు ఇలాంటి కథను వినలేదు అంటూ గతంలో ఒక ట్వీట్ చేశాడు. ఆ ట్వీట్ అప్పుడు తెగ వైరల్ అయింది. అప్పటినుంచి ఈ సినిమా పైన ప్రేక్షకులలో భారీగా అంచనాలు నెలకొన్నాయి. శ్రీవెంకటేశ్వరా క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు, శిరీష్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## క్రికెటర్ పాత్రలో అనుష్కరీ ఎంట్రీ



బాలీవుడ్ భామ అనుష్క శర్మ పెళ్లయిన తర్వాత షూటింగ్‌కు దాదాపు దూరమైంది. 2021 జనవరిలో అనుష్క పండటి పాపాయికి జన్మనించింది. ఆ పాపకు వామికా కోహ్లీగా నామకరణం కూడా చేశారు. కూతురు పుట్టి ఏడాది దాటి పోతుంది. అనుష్క పెళ్లి, పిల్లల కారణంగా సిల్వర్ స్క్రీన్‌కు దూరమై సుమారు 3 ఏండ్లు అవుతుంది. తాజాగా ఈ భామ గ్రాండ్ కమ్ బ్యాక్ కు రెడీ అవుతోంది. జులన్ గోస్వామి బయోపిక్ చక్‌డా ఎక్స్‌ప్రెస్‌తో మళ్లీ వినోదాన్ని అందించేందుకు రెడీ అంటోంది అనుష్క . క్రికెటర్ పాత్ర కావడంతో గత కొన్ని రోజులుగా ట్రైనింగ్ తీసుకుంటోంది. మైదానంలోకి దిగి బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడుతున్న వీడియో ఇపుడు నెట్టింట్లో హల్ చల్ చేస్తోంది. తాజా సినిమా షూటింగ్ కోసం ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తోంది అనుష్క.

## వందకోట్ల క్లబ్‌లో చేరిన గంగూబాయి

బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ తాజాగా నటించి మెప్పించిన చిత్రం గంగూబాయి కతియవాడి



ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 25న విడుదలై బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఇటీవలే ఈ చిత్రం అత్యధిక వసూళ్లతో భారతీయ బాక్సాఫీస్ వద్ద రూ. 100 కోట్ల మార్క్‌ను దాటింది. కరోనా ప్రారంభమైనప్పటి నుంచి బాలీవుడ్‌కి అతిపెద్ద ఓపెనింగ్స్ ఇచ్చిన మూడో చిత్రం గంగూబాయి కతియవాడి. అయితే ఈ భారీ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది అలియా భట్. అది ఎలా అంటే.. ఒక బర్గర్ తింటూ ఎంజాయ్ చేసింది అలియా భట్. ప్రేక్షకుల ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతూ తన ఇన్‌స్టా గ్రామ్ హ్యాండిల్‌లో గురువారం షేర్ చేసింది. ఈ పోస్ట్‌లో '100 కోట్ల మార్క్ దాటినందుకు శుభాకాంక్షలు గంగూబాయి అంటూ పోస్ట్ చేసింది. ఈ సినిమాలో అజయ్ దేవగన్, ఇమ్రాన్ హష్మి, హ్యూమా ఖురేషీ అతిథి పాత్రల్లో సందడి చేశారు. అయితే మాఫీయ క్వీన్, వేశ్య పాత్రలో అలియా తన అందం, అభినయం, డైలాగ్‌లతో విమర్శకుల నుంచి ప్రశంసలు పొందింది. ఇప్పటివరకు గ్లామర్ రోల్స్‌తో అలరించిన ఈ బ్యూటీ ఈ సినిమాలో వైవిధ్య మైన నటనతో ప్రేక్షకులను,విమర్శకులను ఆశ్చర్యపరిచింది.

## భారీ రెమ్యునరేషన్లలో బాలీవుడ్ హీరోయిన్స్

### హీరోలతో సమానంగా రెమ్యునరేషన్ డిమాండ్



దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి అనే సామెతను సాధారణంగా వింటుంటాం. సినీరంగంలో కూడా ఇదే సామెత హీరోయిన్ల విషయాలలో బాగా వర్తిస్తుంటుంది. గతంలో స్టార్ హీరోయిన్‌గా పేరు వచ్చిందంటే దాదాపు 10 నుంచి 15 సంవత్సరాల వరకు స్టార్‌గా కొనసాగేవారు. కానీ ఇప్పుడు స్టార్ హీరోయిన్లుగా స్టేటస్‌ను సంపాదించినా.. మహా అయితే 5 నుంచి 6 సంవత్సరాలు మాత్రమే స్టార్ నటిగా కొనసాగుతున్నారు. తర్వాత సినిమా అవకాశాలు పెద్దగా ఉండవు. ఒక వేళ వచ్చినా పెద్దగా స్కోప్ లేని పాత్రలు, సీనియర్ హీరోల పక్కన లీడ్ పేయిర్‌గా నటించడం వంటివి వస్తుంటాయి. ఈ క్రమంలోనే అవకాశాలు వచ్చినప్పుడే హీరోయిన్లు భారీగా పారితోషికాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఒకానొక సందర్భంలో హీరోలకు సమానంగా కూడా రెమ్యునరేషన్‌ను డిమాండ్ చేస్తుంటారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో ఎక్కువ పారితోషకం అందుకుంటున్న నటీమణుల్లో దీపికా పదుకొనే ముందుంటారు. బాలీవుడ్‌లో అత్యధికంగా పారితోషికాన్ని అందుకుంటున్న హీరోయిన్ల జాబితాలో దీపికా పదుకొనే ముందు వరుసలో ఉంటుంది. ప్రస్తుతం ఈమె 'ప్రాజెక్ట్-ఐ', 'పఠాన్', సినిమాలలో హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈమె ప్రతి సినిమాకు దాదాపు 30కోట్ల వరకు పారితోషికాన్ని డిమాండ్ చేస్తుందని సమాచారం. కంగానా రనౌత్ బీ-టౌన్‌లో టాప్ హీరోయిన్లలో జాబితాలో ఉంది. లేడి బయోపిక్ సినిమాలకు ఈమె కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. 'తలైవి' సినిమాతో మంచి విజయాన్నిఅందుకున్న కంగానా ప్రస్తుతం ఒక్కో సినిమాకు 25-27కోట్ల వరకు పారితోషకాన్ని తీసుకుంటుందని టాక్. 'తమిజాన్' అనే తమిళ సినిమాతో సినీరంగంలోకి ప్రవేశించింది ప్రియాంక చోప్రా. రెండు దశాబ్దాల పాటుగా ఈమె స్టార్ హీరోయిన్‌గా కొనసాగింది. గత రెండు సంవత్సరాల నుంచి హాలీవుడ్ సినిమాలతోనే బిజీగా గడుపుతుంది. ప్రస్తుతం ఈమె ఒక్కో సినిమాకు దాదాపు 25 కోట్ల వరకు పారితోషికాన్ని డిమాండ్ చేస్తుందట. బూమ్' సినిమాతో సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చింది కత్రినా కైఫ్. యూత్‌లో ఈమెకి ఉన్న ఫాలోయింగ్ మరే ఇతర నటికి కూడా లేదంటే అతిషయోక్తి కాదు. వెయ్యికి పైగా సినిమాలలో ఈమె పేరును డైలాగ్‌లలో వాడుకున్నట్లు అప్పట్లో రికార్డు కూడా సృష్టించింది.ఇటీవలే ఈమె విక్కీ కౌషల్‌ను పెళ్ళి చేసుకుంది. ప్రస్తుతం ఈమె ఫోన్ 'బూత్', 'మెర్రి క్రిస్మస్', 'టైగర్-3' సినిమాలలో హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈమె ఒక్కో సినిమాకు 22-25కోట్ల వరకు రెమ్యునరేషన్‌ను తీసుకుంటుందని సమాచారం. గంగూబాయి కతియావా'డి చిత్రంతో ప్రేక్షకులనే కాకుండా సినీ క్రిటిక్స్ నుంచి మంచి ప్రశంసలు దక్కించుకుంది. ఈ చిత్రంలో తన నటన, అభినయంతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకంటుంది. తాజాగా ఈ చిత్రం వంద కోట్ల క్లబ్‌ను అధిగమించింది. ప్రస్తుతం ఈమె ఒక్కో సినిమాకు 23కోట్ల వరకు రెమ్యునరేషన్‌ను తీసుకుంటుందట. ఇరవై ఏళ్ళకే సినీరంగంలోకి ఎంట్రీ ఇచ్చిన కరీనా కపూర్ దాదాపు 15 ఏళ్లు స్టార్ హీరోయిన్‌గా కొనసాగింది. ప్రస్తుతం ఈమె అమీర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'లాల్ సింగ్ చద్దా' సినిమాలో నటిస్తుంది. ప్రస్తుతం ఈమె ఒక్కో సినిమాకు 12 కోట్ల వరకు పారితోషికాన్ని తీసుకుంటుందని రబ్ నే బనాది జోడి' సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన అనుష్కశర్మ మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్‌ను అందుకుంది. ఈ తర్వాత వరుసగా సినిమాలను చేస్తూ అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ల జాబీతాలో చోటు సంపాదించుకుంది. ప్రస్తుతం ఈమె ఒక్కోసినిమాకు 7 నుంచి 10 కోట్ల వరకు రెమ్యనరేషన్‌ను తీసుకుంటున్నట్లు తెలుస్తుంది

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com